క్లుప్తంగా

హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ పరిశీలన



అమరావతి: మండల కేంద్రం, ధరణికోట గ్రామంలో హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ వేగవంతం చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎంపీడీఓ టి.పార్వతి పేర్కొన్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అమరావతి 1, 2, ధరణికోట1, 2 సచివాలయాల్లో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు సచివాలయాల పరిధిలోని హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ నిదానంగా జరుగుతుందని, వంద శాతం పూర్తయ్యేలా పనిచేయాలని ఆదేశించారు. రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే పరిశీలన



దొడ్లేరు(క్రోసూరు): నాన్ కమ్యూనికబుల్ వ్యాధులపై ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు దొడ్లేరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి సిరి చందన గురువారం తెలిపారు. దొడ్లేరులో ఆరోగ్య కార్యకర్తలు నిర్వహిస్తున్న సర్వేను ఆమె పరిశీలించారు. దురాలవాట్లతో వచ్చే జబ్బులు గుర్తించేందుకు ప్రభుత్వం సర్వే చేపట్టిందని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి సర్వే తోడ్పడుతుందన్నారు. 50 ప్రశ్నావళితో నిర్వహించే సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు 18 ఏళ్లు పైబడిన స్త్రీ, పురుషులకు బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, నోరు, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, 30 సంవత్సరాలు పైబడి వివాహమైన స్త్రీలందరికీ గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని వెల్లడించారు. ఏమైనా అనుమానిత కేసులు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేస్తారని చెప్పారు. క్యాన్సర్ నుంచి రక్షణ పొందాలంటే ముందస్తు పరీక్షల సాధ్యమన్నారు. ఈ నెల 16న మండల వ్యాప్తంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ధనరేఖ, ఆరోగ్య కార్యకర్త కోటేశ్వరమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

షుగర్ నియంత్రణకు ఆహార నియమాలు పాటించాలి



సత్తెనపల్లి: షుగర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సత్తెనపల్లి ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ బి.లక్ష్మణరావు అన్నారు. వైద్యశాలలో ప్రపంచ షుగర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా గురువారం షుగర్ వ్యాధిగ్రస్తులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రపంచంలో రోజు రోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారన్నారు. ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేయడం ద్వారా మధుమేహ వ్యాధిని దరికి చేరకుండా చూడవచ్చు నన్నారు. డాక్టర్ గిరిరాజు మాట్లాడుతూ షుగర్ వ్యాధితో పాటు వచ్చే వివిధ రుగ్మతలకు సంబంధించిన పరీక్షలు ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అనూష, డాక్టర్ సుజాత, డాక్టర్ కరుణాకర్, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు



సత్తెనపల్లి: ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్‌సీడీ 3.0 సర్వే గురువారం ప్రారంభించారు. భట్లూరులో డాక్టర్ వి.ప్రదీప్, ఫణిదం గ్రామంలో డాక్టర్ కవిత, డాక్టర్ సాయి తేజ రెడ్డి, రామకృష్ణాపురంలో డాక్టర్. పి. గౌతమి ప్రారంభిం 18 సంవత్సరాలు నిండిన వారందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం జిల్లా కో-ఆర్డినేటర్, ఆఫీసర్ డాక్టర్ హనుమకుమార్ ఫణిదం గ్రామాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొని మేనేజర్‌కు గాయాలు

క్రోసూరు: స్థానిక యూనియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజరు జె.రాజ్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. గురువారం సాయంత్రం విధులు ముగించుకుని ద్విచక్రవాహనం పై సత్తెనపల్లి వెళ్తూ.. ఎర్రబాలెం వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక ఢీకొట్టాడు. .తీవ్రగాయాలైన క్షతగాత్రుడ్ని సత్తెనపల్లిలోని ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

నేటి బాలలే భావిభారత పౌరులు



సత్తెనపల్లిలోని 22వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో



విద్యార్థులకు స్టేషనరీ అందజేస్తున్న ఎంఈవోలు, చైర్మన్‌లు

సత్తెనపల్లి: నేటి బాలలే భావి భారత పౌరులని సత్తెనపల్లి ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. పట్టణంలోని 22వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అంజనాదేవి, మాణిక్యం, శ్రీ గౌరీ, సువార్త, రోజా రాణి, శాంతకుమారి, ఏఎన్ఎం భాగ్యరేఖ, తల్లులు, చిన్నారులు, తదితరులు ఉన్నారు.

■ కంకణాలపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు ఎస్ఎం సుభానీ పాల్గొన్నారు.

■ పట్టణంలోని కేంద్రియ విద్యాలయంలో ప్రిన్సిపల్ జగదీష్ కుమార్ గుప్తా బాలల దినోత్సవం నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కళారూపాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. అలాగే గ్రాండ్ పేరెంట్స్ డే లో భాగంగా విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ అందరు హాజరై వైస్ ప్రిన్సిపల్ కిరణ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వారి తాతలతో, అమ్మమ్మలతో, నానమ్మలతో కలిసి రాంప్ వాక్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు.

■ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం భారత మాజీ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్, పీసీసీ కార్యదర్శి మాధం శెట్టి వేదాద్రి పాల్గొన్నారు.

భవిష్యత్తుని మార్చే పౌరులుగా ఎదగాలి

అచ్చంపేట: రేపటి సమాజ భవిష్యత్‌ను మార్చే పౌరులుగా ఎదగాలని అచ్చంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటప్రసాద్ తెలిపారు. బాలల దినోత్సవంలో భాగంగా గురువారం స్థానిక బుల్స్ హైస్కూల్‌లో జరిగిన ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. బెస్ట్ స్టూడెంట్స్‌కు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిర్మలజ్యోతి, హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రోసూరు: మండలంలోని అన్ని పాఠశాల్లో గురువారం బాలల దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రోసూరు ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ ఎం.మేరి సూజన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ మహమ్మద్ రఫీ, వైస్ చైర్మన్ కె.సాంబశివరావు విద్యార్థులకు ఆటలు, చిత్ర లేఖనం తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

విద్యార్థులకు స్టేషనరి పంపిణీ

రాజుపాలెం: మండలంలోని యూపీ పాఠశాలలో బాలల దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతిభ రూరల్ డెవెలెప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ పాశం శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ నాగ మల్లేశ్వరి,ఎంఈవో-1 మల్లిఖార్జునశర్మ, ఎంఈవో-2 నరసింహారావు, హెచ్ఎం టి.రామారావు, పాల్గొన్నారు.

భవిష్యత్తు భారతావనికి బాలలే నిర్దేశకులు

పెదకూరపాడు: భవిష్యత్తు భారతావనికి నేటి బాలలే దిశా నిర్దేశకులని గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు అన్నారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కేవీ వెంకటరమణ, ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్ వెంకట నాగరాజు బాలల దినోత్సవం గురించి వివరించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు మీసాల డేనియల్, ఎంపీడీవో రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు నోముల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



బహుమతులు పంపిణీ చేస్తున్న సీఐ వెంకటప్రసాద్



మాట్లాడుతున్న సర్పంచ్ రాజు



కేంద్రీయ విద్యాలయంలో..

బకాయిల చెల్లింపునకు వినతి



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఈఎంటీ బాబూరావు

నకరికల్లు: బకాయిలు వెంటనే చెల్లించి, తమను ప్రభుత్వరంగ ఉద్యోగులుగా గుర్తించాలని 108 అంబులెన్స్ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.పుల్లారావును కలసి 14 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ప్రస్తుత 108 అంబులెన్స్‌ల నిర్వహణ సంస్థను తొలగిస్తున్నామని ప్రకటన చేయడంతో ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్, జీతాల బకాయిలు, వేతనంతో కూడిన సెలవులకు సంబంధించిన చెల్లింపులు విషయంలో ఆందోళనకర పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఆందోళన పోగొట్టే విధంగా ప్రభుత్వం, నిర్వహణ సంస్థ నుంచి స్పష్టమైన హామీ ఇప్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే ఈ నెల 25న నుంచి సమ్మె చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ టి.బాబూరావు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ముప్పాళ్ళ: ప్రభుత్వం విద్యుత్ ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోరుతూ సీపీఎం ప్రజాపోరు యాత్ర ముగింపు లో భాగంగా గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న బాలకృష్ణ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసి చౌక దుకాణాల ద్వారా నిత్యావసరాలను అందించాలన్నారు. చిన్నారులపై, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, రాష్ట్రాల హక్కులు హరించే జమిలి ఎన్నికలను నిలిపివేయాలన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ఎం.భవానిశంకర్‌కు అందించారు. సీపీఎం నాయకులు గారా జాలయ్య, తౌరటి అమర లింగేశ్వరరావు, పటాన్‌సైదాఖాన్, దారా చిన్నారావు, తొండపి మస్తాన్‌రావు, దాసరి అప్పారావు, మార్పుల వెంకటరెడ్డి, కందిమళ్ళ సాంబశివరావు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలను తగ్గించాలి

నకరికల్లు: పెరిగిన ధరలు తగ్గించి, 18 రకాల నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే చౌక డిపోల ద్వారా పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి జీ.పి చ్చారావు డిమాండ్ చేశారు. ప్రజాపోరు యాత్రలో భాగంగా తహసీల్దార్ కె.పుల్లారావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంలో అక్రమాలు అరికట్టి సామాన్యులకు ఇసుకను అందించాలని డిమాండ్ చేశారు. కృష్ణా, పెన్నా అనుసంధానానికి చేపట్టనున్న ప్రాజెక్టును పారదర్శకంగా వెంటనే పూర్తిచేయాలని కోరారు. జమిలి ఎన్నికల విధానం రద్దు చేసి రాష్ట్రాల, ప్రజల హక్కులను కాపాడాలని విన్నవించారు. ప్రభుత్వ రంగంలో ఖాళీ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ కొరత తీర్చాలని కోరారు. విద్యుత్ ట్రూఅప్ చార్జీలు రద్దుచేయాలని, విశాఖ ఉక్కును ప్రభుత్వపరంగానే కొనసాగిస్తూ అభివృద్ధి కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవూరి లక్ష్మారెడ్డి, ఈవూరి అప్పిరెడ్డి, కొండానాయక్, గోవిందునాయక్, ఆవుల వెంకటేశ్వర్లు, బి.దుర్గాబాయి, ఎస్.రామాంజి నాయక్, కుమారి పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని వినతి

అమరావతి: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఎం డిమాండ్ చేసింది. ప్రజా పోరులో భాగంగా గురువారం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తహసీల్దార్ నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని, రైతుల పంటకు మద్దతు ధర లభించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 1 నుంచి పెంచే విద్యుత్తు ట్రూ అఫ్ చార్జీలు రూ.6వేల కోట్ల పెంపు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కుని ప్రైవేటీకరణ కాకుండా కాపాడాలని, రాష్ట్రంలో మహిళలపైన, పసి పిల్లలపైన హత్యలు, అత్యాచారాలు కిడ్నాప్‌లు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, కాపాడటానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఉచిత ఇసుక సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సీపీఎం నాయకులు గంజి మాల రవిబాబు, బి.సూరిబాబు, ఎస్కే మౌదిన్ వలి, వెంకటేశ్వరరాజు, పోలుకొండలు, మురహరి, తోకల సూరిబాబు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగస్వామ్యం కావాలి

ముప్పాళ్ళ: గ్రామాభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీడీవో పీజే విలియమ్స్ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాభివృద్ధి ప్రణాళికల తయారీపై సర్పంచ్‌లకు, ఎంపీటీసీ సభ్యులకు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు గ్రామంలోని సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏఓ శ్రీనివాసరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ ఏడుకొండలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు భావితరాలకు ఉరితాడు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జైబూన్‌బీ

సత్తెనపల్లి: బాల్య వివాహాలు చేయడం భావితరాలకు ఉరితాడు వేయడమేనని ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జైబూన్‌బీ పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆటపాటలు, విద్య, పౌష్టికాహారం, ఆరోగ్యం, సంరక్షణ బాలల హక్కులన్నారు. వారిని చదివించి ఉన్నత స్థానాలకు చేర్చేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతుంటే అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, స్నేహితుల ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు. కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఆడ పిల్లలని చదవనిద్దాం, ఎదగనిద్దాం, బతకనిద్దాం నినాదంతో ఈ నెల 14 నుంచి 20 వరకు బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది, వ్యవసాయ శాఖ, పశువైద్యాధికారులు, యానిమేటర్స్, వీఓఏలు, పంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పంట ఉత్పతులకు మద్దతు ధర కల్పించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

సత్తెనపల్లి: నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులు పండించిన పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రాక అప్పుల పాలు అవుతున్నారని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 8 నుంచి 'ప్రజా పోరు ప్రచార యాత్ర' చేపట్టారు. అందులో భాగంగా గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధర్నాకు సీపీఎం నేత కట్టా శివదుర్గారావు అధ్యక్షత వహించారు. విజయకుమార్ మాట్లాడుతూ ప్రత్తి కొనుగోలు కేంద్రం (సీసీఐ)మార్కెట్ యార్డులో కాకుండా ఓ ప్రైవేట్ కాటన్ మిల్లులో ప్రారంభించడం వల్ల నిజమైన ప్రత్తి రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. అలా కాకుండా వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోనే ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గుంటూరు మల్లేశ్వరి, పెండ్యాల మహేష్, నాయకులు అనుముల వీర బ్రహ్మం, అవ్వారు ప్రసాద్ రావు, జడ రాజకుమార్, పొట్టి సూర్యప్రకాశరావు, డి పుల్లారావు, షేక్ సైదులు, జి ఆంజనేయులు ఏ వెంకటనారాయణ, గంజి శ్రీను, గుంటుపల్లి రజిని, మక్కపేట నరసింహారావు, మునగా జ్యోతి, బిట్ర పానకాలు, ఇంజం లింగయ్య, బొల్లేపల్లి రామారావు పాల్గొన్నారు.

కాటా మోసాలపై కఠిన చర్యలు



కాటాలో వ్యత్యాసాన్ని గుర్తించిన తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ జాన్‌సైదా

సత్తెనపల్లి: రైతులను కాటాలతో మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని సత్తెనపల్లి తూనికలు, కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ షేక్ జాన్ సైదా అన్నారు. తూనికలు కొలతలు శాఖ గుంటూరు డిప్యూటీ కంట్రోలర్ టి షాలెంరాజు ఆదేశాల మేరకు సత్తెనపల్లి మండలం ధూళ్ళిపాళ్ల, రామకృష్ణాపురం గ్రామాల్లో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌సైదా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్తి కొనుగోలుకు వచ్చే వ్యాపారులు కొందరు కాటాల్లో వ్యత్యాసం చూపి రైతులను మోసగిస్తున్నారన్నారు. ఇలాంటి వాటిని గుర్తించి మూడు కేసులు నమోదు చేశామన్నారు. ఇకపై ఎక్కడైనా రైతులను మోసగించినట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు



నెహ్రూ చిత్రపటానికి ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరెడ్డి నివాళి



మాట్లాడుతున్న వీరాంజమ్మ



నెహ్రూ చిత్రపటానికి నివాళి



గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న ఎంపీపీ, సర్పంచ్, అధికారులు

సత్తెనపల్లి: గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని ఈఓపీఆర్‌డీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం, తొలి మాజీ భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం, ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

క్రోసూరు: స్థానిక గ్రంథాలయంలో గురువారం 57వ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి గ్రంథాలయాధికారి వై.వీరాంజమ్మ, మాజీ యార్డు చైర్మన్ కాంద్రు కాశియ్య నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. నీటి సంఘం మాజీ అధ్యక్షుడు బండారు మైసూరుబాబు పిల్లలందరూ ప్రతిరోజు గ్రంథాలయానికి రావడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, గ్రామ పెద్దలు పూర్ణచంద్రరావు, యోహాను, హుస్సేన్ పాల్గొన్నారు.

అమరావతి: గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం ప్రారంభించారు. మొదటి రోజు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ ఇన్‌చార్జి ఎం.వెంకాయమ్మ, గ్రంథాలయ స్థలదాత తలం బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు తల్లం కాశీవిశ్వనాథ్, భవాని తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గ్రంథాలయ ఉత్సవాలు

అచ్చంపేట: గ్రంథాలయాధికారి బెత్తం నాగరాజు గ్రంథాలయవారోత్సవాలు జరుగుతాయని గురువారం చెప్పారు. పలు పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. అలాగే వారోత్సవాల్లో భాగంగా 15న స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, 16ని వీరుల స్మరణ, 17న కవి సమ్మేళనాలు, 18న విద్యార్థులకు వక్తృత్వం, వ్యాస రచన తదితర పోటీలు, 19న మహిళాదినోత్సవం మహిళలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. 20న జరిగే ముగింపు ఉత్సవాలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజుపాలెం: ప్రతీ ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి తెలిపారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంపీపీ, సర్పంచ్ పులిబండ్ల అశోక్ గురువారం ప్రారంభించారు. బాలల దినోత్సవంను పురస్కరించుకుని పండిట్ జవహలాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ, ఎంఈవో మల్లికార్జునశర్మ, శాఖా గ్రంథాలయ అధికారి కేఎస్ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

సరస్వతీ నిలయాలు గ్రంథాలయాలు

పెదకూరపాడు: సరస్వతీ నిలయాలు గ్రంథాలయాలని జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కాకాని వెంకటరమణ అన్నారు. గురువారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రంథాల అధికారిని కొర పాటి వాణి లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి



రాజుపాలెం: గ్రామ పంచాయతీ సమావేశంలో అభివృద్ధి ప్రణాళికను తయారు చేసుకుని, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో జీవీ సత్యనారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏడు గ్రామ స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ గురువారం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిగ్రామ పారిశుధ్యం మెరుగు పరచాలన్నారు. ప్రతీ ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించాలని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా ఐకమత్యంతో గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, వైస్ ఎంపీపీ హరి సూరమ్మ, ఈవోపీఆర్‌డీ పగడాల ముక్కంటి, మండల వ్యవసాయాధికారి వెంకటనర్సయ్య, ఏపీఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.